కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
బుధవారం 17, మే 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు

# అందించాలి

- రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- వానాకాలం సీజన్ ముందస్తు ఏర్పాట్లపై జిల్లా వ్యవసాయ అధికారులు, టాస్క్ ఫోర్స్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

ఖమ్మం, మే 16-కెరటం న్యూస్ :

ముందస్తు ప్రణాళికతో రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని డా.బిఆర్. అంబేడ్కర్ సచివాలయం నుండి రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, పోలీస్ శాఖ ఉన్నత అధికారులతో కలిసి వానాకాలం సీజన్ ముందస్తు ఏర్పాట్ల పై జిల్లా వ్యవసాయ అధికారులు, టాస్క్ ఫోర్స్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్య మంత్రి వ్యవసాయ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించి రైతులకు, కోట్లాది మందికి ఉపాధి కల్పించడం జరుగుతున్నదని, గడిచిన 9 ఏళ్లలో వ్యవసాయ రంగానికి దాదాపు 4.5 లక్షల కోట్లు కేటాయించడం జరిగిందని, దేశంలో మన కంటే రెండు, మూడు రెట్లు పెద్ద రాష్ట్రాల్లో సైతం ఇంత భారీగా ఖర్చు చేయలేదని అన్నారు. తెలంగాణలో ప్రభుత్వం తీసుకున్న రైతు అనుకూల విధానాల మిగతా 2లో..






## పత్తి వ్యాపారుల సమస్యలు

# పరిష్కరిస్తాం

- ఎంపీ నామ కు కస్టమ్స్ ఎక్సైజ్ టాక్స్ ప్రిన్సిపల్ హామీ
- పలు అంశాలపై సుదీర్ఘ చర్చ

హైదరాబాద్ బ్యూరో - కెరటం న్యూస్

జీఎస్టీ చెల్లింపులకు సంబంధించి ఖమ్మం పత్తి వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని రాష్ట్ర కస్టమ్స్, సెంట్రల్ టాక్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమీషనర్ శివ నాగకుమారి ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావుకు స్పష్టమైన హామీ ఇచ్చారు. పార్లమెంటరీ సబార్డినేట్ లెజిస్లేషన్ స్టడీ టూర్‌లో భాగంగా మంగళవారం హైదరాబాద్ తాజ్ కృష్ణలో జరిగిన పార్లమెంటరీ కమిటీ సమావేశంలో నామ నాగేశ్వర రావు పాల్గొని, ఖమ్మం మిగతా 2లో..

## అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా

# అమలుపర్చాలి



- అడవికి హక్కుదారులు గిరిజనులే అని అవగాహన కల్పించాలి
- జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు అనంత నాయక్

ఖమ్మం, మే 16-కెరటం న్యూస్ :

అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలుపర్చడం ద్వారా గిరిజనులు అడవికి హక్కుదార్లనే అవగాహన కల్పించాలని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు అనంత నాయక్ అన్నారు. మంగళవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, భద్రాచలం ఐటిడిఏ పీవో గౌతమ్ పోట్రూ లతో కలిసి వివిధ శాఖల అధికారులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గిరిజనులకు అందుతున్న సంక్షేమ ఫలాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషన్ సభ్యులు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చట్టాలు, పథకాలు, పాలసీల ద్వారా చేకూర్చిన హక్కులు గిరిజనులకు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గిరిజనుల స్వభావాన్ని ఇతరులు సరిగ్గా అర్థం చేసుకోలేరని, గిరిజనులు వారి సమస్యలను మిగతా 2లో..



# అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలుపర్చాలి

(మొదటిపేజీ తరువాయి..)



సరిగ్గా చెప్పుకోలేరని ఆయన తెలిపారు. సమస్యలను సరిగ్గా వివరించలేక గిరిజనులు పరిష్కారాన్ని పొందడం లేదన్నారు. గిరిజనుల సమస్యలను క్షేత్ర అధికారులు అర్థం చేసుకొని, వారు ఏమి కోరుకుంటున్నారో తెలుసుకొని వారికి న్యాయం చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలులో లోపాలను కమీషన్ సమీక్షిస్తుందన్నారు. జిల్లాలో భూమిలేని ఎస్టీ వ్యవసాయ కూలీల వివరాలు సమర్పించాలన్నారు. జిల్లాలో నైపుణ్యం ఉండి, ఉపాధికై నమోదు చేసుకున్న ఎస్టీలు ఎంత మంది, ఎంతమందికి ఉపాధి కల్పించింది వివరాలు సమర్పించాలన్నారు. ఎస్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా నిర్దేశించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతిని కమీషన్ సభ్యులు సమీక్షించారు. జిల్లాలో డబల్ బెడ్ రూం ఇండ్లలో ఎస్టీలకు కేటాయించిన ఇండ్లు, ఎస్టీల ఆవాసాల్లో రోడ్లు, డ్రైనేజీలు తదితర మౌళిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎన్ని కుల, కమ్యూనిటీ ధృవీకరణలు దరఖాస్తులు వచ్చింది, ఎన్ని ధ్రువీకరణలు జారీచేసింది అడిగి తెలుసుకున్నారు. ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు, చర్యలపై అడిగి తెలుసుకున్నారు. అటవీ హక్కు చట్టం క్రింద ఎన్ని దరఖాస్తులు వచ్చింది, ఎన్ని పరిష్కరించింది, ఎన్ని తిరస్కరించింది, తిరస్కరణకు కారణాలు అడిగి తెలుసుకున్నారు. గిరిజన, గిరిజనేతర కేసుల్లో అధికారులు గిరిజనేతరులకు మద్దతుగా ఉంటున్నట్లు, క్షేత్ర స్థాయిలో విచారణ చేసి అర్హులకు న్యాయం చేయాలన్నారు. బంధన్ పథకంలో భాగంగా గిరిజన మహిళలచే స్వయం సహాయక సంఘాల ఏర్పాటుచేసి, ఆ సంఘాల ఆర్థికాభివృద్ధికి చర్యలు చేపట్టాలన్నారు. గిరిజనులకు వివిధ పథకాల ద్వారా రుణాలకు ఎన్ని దరఖాస్తులు వచ్చింది, ఎన్ని మంజూరు చేసింది, ఎన్ని గ్రౌండింగ్ చేసింది నివేదిక సుమర్పించాలన్నారు. ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన క్రింద ఎన్ని ఎస్టీ ఆవాసాల్లో లబ్ది చేకూర్చింది వివరాలు ఇవ్వాలన్నారు. గిరిజనుల స్థితిగతులు మార్చి, వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, వారిని అభివృద్ధి పథంలోకి తేవాలని ఎస్టీ కమీషన్ సభ్యులు తెలిపారు.

సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారి యర్, ఐటిడిఏ పీవో గౌతమ్ పోట్రూలు జిల్లాలో ఎస్టీలకు అమలవుతున్న పథకాలు, పాలసీలు, వారి సంక్షేమానికి చేపడుతున్న చర్యల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో ప్రాథమిక, ఉన్నత, కళాశాల స్థాయిల్లో 1,633 పాఠశాలలు ఉన్నట్లు, ఒక లక్షా 93 వేల 791 మంది విద్యార్థులు ఉండగా, 35,308 మంది ఎస్టీ విద్యార్థులు ఉన్నట్లు వారు తెలిపారు. ఈ పాఠశాలల్లో 11,850 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నట్లు, ఉపాధ్యాయుల, విద్యార్థుల నిష్పత్తి 1:16 ఉన్నట్లు వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో టాయిలెట్స్, విద్యుద్దీకరణ, త్రాగునీరు, ఫర్నీచర్, భవనాల మరమ్మత్తులు, క్రొత్త భవనాల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో జిల్లా ప్రధాన ఆస్పత్రితో పాటు, 26 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 6 సామాజిక ఆరోగ్య కేంద్రాలు, 4 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 246 ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నట్లు వారు తెలిపారు. 2022-23 లో ఏఎన్సి నమోదులు 22,674 జరగగా, 3,742 మంది ఎస్టీలు ఉన్నట్లు వారు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 9,882 ప్రసవాలు జరగగా, 1,927 మంది ఎస్టీలు ఉన్నట్లు, వీరందరికి కేసీఆర్ కిట్ పథక లబ్ది చేకూర్చినట్లు వారు తెలిపారు. రైతుబంధు పథకం క్రింద జిల్లాలో 49,056 మందికి రూ. 10 వేల చొప్పున వారి వారి ఖాతాల్లో నేరుగా జమ చేసినట్లు వారు అన్నారు. రైతు భీమా క్రింద 2020 నుండి 507 మంది ఎస్టీ రైతుల కుటుంబాలకు రూ. 25.35 కోట్లు అందజేశామన్నారు. జిల్లాలో 4,291 ఎస్టీ స్వయం సహాయక సంఘాల్లో 44,639 మంది సభ్యులు ఉన్నట్లు వారు అన్నారు. వివిధ పథకాల క్రింద ఎస్టీలకు 38,665.91 లక్షలు ఆందజేసినట్లు, ఇందులో కస్టమ్ హైరింగ్ సెంటర్, వడ్డీ లేని రుణాలు, రివాల్వింగ్ ఫండ్, సీడ్ ఫండ్, ఆసరా పెన్షన్లు ఉన్నట్లు వారు తెలిపారు. జిల్లాలో 974 డబల్ బెడ్ రూం ఇండ్లు ఎస్టీలకు ఆందజేసినట్లు వారు అన్నారు. ఐటిడిఎ పరిధిలో 6 ఎస్టీ సంక్షేమ గురుకులాలు ఏర్పాటు చేయగా, ఇందులో 3,019 బాల బాలికలు విద్యానభ్యసిస్తున్నారని అన్నారు. గిరిజన గురుకుల్లా ల్లో చదివిన విద్యార్థులు ప్రతిష్టాత్మక జేఈఈ, ఐఐటీ, ఎన్ఐటీల్లో సీట్లు సాధించారన్నారు. ఎస్టీలకు ప్రత్యేకంగా 2 క్రీడా పాఠ శాలలు నిర్వహించబడుతున్నట్లు వారు తెలిపారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, బ్యాంక్ పీవో, పోలీస్ ఎస్సై, గ్రూప్స్ తదితర పోటీ పరీక్షలకు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తున్నట్లు వారు అన్నారు. ఐటిడిఎ ద్వారా ఎస్టీలకు వైద్య పరంగా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు. భద్రాచలం లో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుచేసి గిరిజన సాంస్కృతి, జీవనశైలిని కాపాడుకొనే చర్యలు తీసుకుంటున్నట్లు వారు అన్నారు. ఎస్టీ ఆవాసాల్లో ఆల్ వెదర్ రోడ్లు 54 మంజూరయి, పనులు ప్రగతిలో ఉన్నట్లు వారు తెలిపారు. సీఎం గిరివికాసం క్రింద రూ. 8.2 కోట్లు మంజూరు కాగా, రూ. 7.3 కోట్లు ఖర్చు చేసినట్లు వారు తెలిపారు. గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ ద్వారా గిరిజనుల సంక్షేమానికి చర్యలు చేపడుతున్నట్లు వారు అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధికా గుప్తా, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఎస్సీఎస్టీ డిడి ఆర్.కె. దూబే, ప్రసన్న, గోవర్ధన్ ముండే, జిల్లా రెవిన్యూ అధికారిణి ఆర్. శిరీష, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, ఎసిపిలు పాల్గొన్నారు.

# పత్తి వ్యాపారుల సమస్యలు పరిష్కరిస్తాం



(మొదటిపేజీ తరువాయి..)

పత్తి వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను కస్టమ్స్ సెంట్రల్ టాక్స్ కమీషనర్ దృష్టి కి తీసుకొచ్చారు. జీఎస్టీ చెల్లింపులకు సంబంధించి గత మార్చిలో కూడా ఎంపీ నామ , ఖమ్మం పత్తి వ్యాపారులుతో కలసి ఢిల్లీ వెళ్లి వారి సమస్యలను జీఎస్టీ చైర్మన్ వివేక్ జోహావీని ప్రత్యేకించి కలసి వివరించిన సంగతి తెలిసిందే. ఆ సందర్భంగా ఖమ్మం పత్తి వ్యాపారుల సమస్యల గురించి చర్చించటం తో పాటు పాత విధానంలో జీఎస్టీ చెల్లించే అవకాశం కల్పించాలని, కేసులను ఎత్తివేసేలా చూడాలని నామ కోరగా జీఎస్టీ చైర్మన్ సానుకూలంగా స్పందించారు . 2017 నుంచి 2019 వరకు ఆర్సీఎం పద్ధతిలో జీఎస్టీ చెల్లించామని, కొత్త విధానంలో 2019 నుంచి ముడి పత్తి అమ్మకాలు, కొనుగోళ్లపై జీఎస్టీ చెల్లిస్తున్నట్టు వ్యాపారులు తెలిపారని, కానీ ఖమ్మంలోని జీఎస్టీ అధికారులు మొదటి నుంచి అమ్మకాలు, కొనుగోళ్లపై జీఎస్టీ లెక్క కట్టలేదని ఆరోపిస్తూ పాత బకాయిలు కూడా కట్టాలంటూ నోటీసులు ఇచ్చిన సంగతిని శివ నాగకుమారి దృష్టికి తీసికెళ్లారు. పాత విధానంలోనే పత్తి వ్యాపారులు జీఎస్టీ కట్టినా కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది లేదని, వారిపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని నామ కోరారు. పత్తి వ్యాపారులు కొనుగోళ్లు ఆపితే రైతులు ఎంతో ఇబ్బంది పడతారు కాబట్టి వారిపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించాలని అభ్యర్థించారు. 2019 నుంచి ప్రభుత్వం నిర్దేశించిన విధంగానే కొనుగోళ్లు, అమ్మకాలు చేస్తూ వ్యాపారులు జీఎస్టీ చెల్లిస్తున్నారని నామ వివరించారు. సానుకూలంగా స్పందించిన కస్టమ్స్ %డ% సెంట్రల్ టాక్స్ శివ నాగకుమారి ఖమ్మం పత్తి వ్యాపారుల సమస్యను ఢిల్లీకు రిఫర్ చేయడం తో పాటు సమస్యలను త్వరితగతిన పరిష్కారానికి హామీ ఇచ్చారు.



## రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందించాలి

(మొదటిపేజీ తరువాయి..)

కారణంగా వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయని, రైతులకు ఎటువంటి ఇబ్బందులూ రాకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకొని నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సమయానికి అందించడంతో పాటు పంట దిగుబడి అధికంగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. వానాకాలం సీజన్ కు సంబంధించి రైతులకు అవసరమైన మేరకు విత్తనాలు, ఎరువులను స్టాక్ ఉంచుకోవాలని, ప్రభుత్వం అనుసరిస్తున్న కఠిన వైఖరి కారణంగా ప్రస్తుత కాలంలో నకిలీ విత్తనాలు మార్కెట్ లో దాదాపు మాయమయ్యాయని, అక్కడక్కడ ఉన్న కొన్ని నకిలీలను పూర్తిగా అరికట్టాలని, అమాయకులకు ఇబ్బంది కలిగించరాదని, క్షేత్ర స్థాయిలో సమాచారం సేకరించి పక్క రాష్ట్రాల నుండి వచ్చే నకిలీ విత్తనాలు, ఎరువులపై దృష్టి పెట్టి పకడ్బందీగా నియంత్రించాలని అన్నారు. దేశంలో ఉన్న విత్తన అవసరాలలో దాదాపు 60% మేర తెలంగాణ నుంచి సరఫరా చేస్తున్నామని, దేశానికి విత్తన భాండాగారంగా తెలంగాణ ఆవిర్భవించిందని తెలిపారు. తెలంగాణలో ఉన్న విత్తన ఉత్పత్తి పరిశ్రమకు ఇబ్బంది కలగకుండా, నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపాలని, నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి నిఘా పెంచాలని మంత్రి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, అదనపు డిసిపి ఏఎస్.సి. బోస్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా ఉద్యానవన అధికారిణి అనసూయ, అధికారులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ జేఏసీ నాయకత్వం కార్మికులను ఐక్యంగా నిలపాలి

**కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలి**

**ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



ఆర్టీసీ కార్మికుల పని పరిస్థితుల్లో మార్పులు,సమస్యల పరిష్కారం,ఆర్టీసీ ఉద్యోగుల పొదుపు మరియు పరపతి సహకార సంఘం (సిసిఎస్) పరిరక్షణ కోసం మూడు సంఘాలతో ఉన్న జేఏసీ నాయకత్వం ఆర్టీసీ కార్మికులను ఐక్యంగా నిలిపేందుకు కృషి చేయాలని,కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం)రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం ఆర్టీసీ ఖమ్మం డిపో కమిటీ కార్యదర్శి గుండు మాధవరావు ఆధ్వర్యంలో "ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలి" అనే కరపత్రాలను కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,ఆర్టీసీ కార్మికోద్యమంపై ఆంక్షలు ఉన్నప్పటికీ ఆర్టీసీ కార్మికుల సమస్యలపై జాయింట్ యాక్షన్ కమిటీగా ఆందోళనలు నిర్వహించి కార్మికుల సమస్యలను అటు ప్రజలకు,ప్రభుత్వం దృష్టికి తీసుకురాగలిగామని తెలిపారు. ఆర్టీసీలో కార్మిక సంఘాలకు ఎన్నికల నిర్వహణ పట్ల స్పష్టత వచ్చినప్పుడు కార్మిక సంఘాలుగా తమతమ ఎత్తుగడలతో ఎన్నికలలో పాల్గొనవచ్చని ప్రస్తుతం ఆర్టీసీ కార్మికులు తీవ్రమైన నిరాశా నిస్పృహలతో ఉన్నారని పెరిగిన పనిభారాలు ఒకవక్క,రోజురోజుకూ పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు మరోపక్క,అమలు కావలసిన వేతన సవరణలు సకాలంలో అమలు కాకపోవడంతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఆర్టీసీ కార్మికుల కుటుంబాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకని జేఏసీ నాయకత్వం సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలకు రూపకల్పన చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ %డ% వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజనల్ కార్యదర్శి పిట్టల సుధాకర్,డిపో కమిటీ ప్రచార కార్యదర్శి పగిళ్లపల్లి నరసింహారావు,సీనియర్ నాయకులు బుగ్గవీటి లింగమూర్తి సభ్యులు కే.రాధిక,ఎం.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**చింతకాని ఎస్సై పొదిల వెంకన్న**

**చింతకాని, కెరటం న్యూస్**



ఖమ్మంలో జరిగే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ పొదిల వెంకన్న పిలుపునిచ్చారు. సబ్ ఇన్స్పెక్టర్ పొదిల వెంకన్న ఆధ్వర్యంలో కొన సాగుతున్న మెగా జాబ్ మేళా అప్లికేషన్స్ జాబ్ మేళా అప్లికేషన్స్ ఇవ్వడంలో ముందంజలో ఉన్న రామకృష్ణా పురం గ్రామ నిరుద్యోగ యువత అందులో మహిళలు రేపు ఒక్క రామకృష్ణా పురం గ్రామం నుంచే 50మంది నిరుద్యోగులు అప్లై చేసుకునే అవకాశం ఈ సదవకాశాన్ని రామకృష్ణా పురం గ్రామ నిరుద్యోగులు అన్ని గ్రామాల నిరుద్యోగులు ఉపయోగించుకోవాలి. ఎస్. ఐ. పొదిల వెంకన్న తెలిపారు. చింతకాని మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులకు చింతకాని పోలీసు వారు తెలియజేయునది ఏమనగా మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈనెల 21వ తారీకు ఖమ్మం పట్టణంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా కు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ 18 వ తారీఖు లోపల చింతకాని పోలీస్ స్టేషన్ లో తమ పేరును నమోదు చేయించుకోవాలని ఎస్సై పి వెంకన్న తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పదవ తరగతి ఆపైన చదువుకొని నిరుద్యోగులుగా ఉన్నటువంటి యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.



## యమ ధర్మేంద్ర కృష్ణకు ఆర్థిక సహాయం

**అందజేసిన ఇంటర్, టెన్త్ మిత్రులు**

**కల్లూరు, కెరటం న్యూస్**

కల్లూరు మండలం పేరువంచ గ్రామానికి చెందిన యామా ధర్మేంద్ర కృష్ణ గత కొద్ది కాలం క్రితం అనారోగ్యానికి గురికాగా ఆరు నెలల వ్యవధిలో వ్యవధిలోనే ద్విచక్ర వాహనంతో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడటంతో తాను చేస్తున్న లారీ డ్రైవర్ వృత్తి కష్టంగా మారింది. అతనికి డెంగ్యూ ఫీవర్ రావడంతో మంచాన పడి ప్లేట్లెట్స్ తగ్గిపోయిన సందర్భం లో హార్ట్ స్ట్రోక్ కూడా వచ్చింది దాంతో స్టెంట్లు వేయించు కొన్న కొద్ది రోజుల్లోనే ద్విచక్ర వాహనంతో రోడ్డు ప్రమాదానికి గురై మళ్లీ వైద్యశాల పాలు కావటం నివాస గృహం కూడా తాకట్టు పెట్టడం జరిగింది. ప్రస్తుతం నెలవారీ మందులు సుమారు ఐదువేల రూపాయల వరకు వాడవలసి ఉండగా వాటిని కొనటానికి ఆర్థిక వెసులుబాటు లేక ఇబ్బందులు పడుతున్న సందర్భంలో మిత్రులకు ఈ విషయం తెలియగా ఇంటర్ మిత్రులు తక్షణ సహాయంగా 52 వేల రూపాయలు టెన్త్ మిత్రులు 11 వేల రూపాయలు మంగళవారం ఉదయం మిత్రుని నివాస గృహానికి వెళ్లి సహాయాన్ని నగదు రూపంలో అందించారు. ఇంటర్ మిత్రులైన బానోతు జగన్ సబ్ రిజిస్ట్రార్ మైలవరం పదివేలు అందించగా మరి ఒక మిత్రులు సిఐ టాస్క్ ఫోర్స్ వరంగల్ కొమ్మూరి శ్రీనివాసరావు 5000 రూపాయలు, అంకిరెడ్డి పద్మ, వెల్ది లక్ష్మి , బోల్లపు వెంకటరామిరెడ్డి, పలగాని భవాని, పెరుమాళ్ళ రామారావు, కొప్పరపు బలరాం, వీరభద్రం, గొర్రెపాటి పద్మ, శ్రీకాంత్, దాసు, రామ్ రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు ఆర్థిక సహాయాన్ని అందజేసి కుటుంబానికి అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పారు.

## జర్నలిస్టుపై సిఐ దురుసు ప్రవర్తన వీడాలి: టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్)



**ఖమ్మం 1 టౌన్ సిఐ వ్యవహార శైలి పట్ల జర్నలిస్టుల ఆవేదన**

**ఖమ్మం 1 టౌన్ పిఎస్ ఎదుట టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) యూనియన్ నేతల ఆందోళన**

**జరిగిన ఘటన అంశాన్ని పరస్పర అభిప్రాయాల వివరణలతో సద్దుమణిగిన వివాదం**

**చివరకు ఫ్రెండ్లీ పోలీసింగ్ కు సై అన్న సిఐ**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

జిల్లా కేంద్రంలోని జెడ్పీ సెంటర్లో హోంగార్డులకు సంబంధించిన వార్త కవరేజ్ అంశంలో రాజ్ న్యూస్ టౌన్ రిపోర్టర్ యలందల జగదీష్, తన మోటర్ సైకిల్ పైకి ఎక్కి తన సెల్ ఫోన్ తో వీడియోను తీస్తుండగా 1 టౌన్ సిఐ స్వామి జర్నలిస్టు ఎలమందల జగదీష్ పట్ల దురుసుగా వ్యవహరించారు. సమాచారం అందుకున్న యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రారవి నేతృత్వంలో వన్ టౌన్ పిఎస్ ఎదుట సుమారు గంటపాటు జర్నలిస్టు సోదరులు ఆందోళన చేపట్టారు. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి అని, సిఐ దురుసు ప్రవర్తనను వీడాలి.. అంటూ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నినాదాలు హోరెత్తాయి. ఈసందర్భంగా యునీయన్ నేతలు చిర్రారవి, రజనీకాంత్, ఎస్.కే.జానీపాషా, యాకేశ్, మూర్తిలు మాట్లాడుతూ జర్నలిస్టుల పట్ల 1 టౌన్ సిఐ స్వామి తన తీరును మార్చుకోవాలని సూచించారు. ఈ మేరకు వన్ టౌన్ పిఎస్ ప్రాంగణంలో తొలుత సిఐ చిట్టిబాబు అర్బన్ సీఐ శ్రీహరిలు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు.. చివరకు వన్టౌన్ సిఐ స్వామి జర్ణలిస్టుల వద్దకు వచ్చి జర్నలిస్టు వార్త సేకరణకు చెందిన దృశ్యాలను తన సెల్ఫోన్లో ఉన్న వీడియోను యూనియన్ నేతలకు చూపిస్తూ వివరణఇచ్చారు. ఇకనుంచి ఫ్రెండ్లీపోలీస్ గా ఉందామని యూనియన్ నేతలు సూచనచేయగా సిఐ సానుకూలంగా స్పందించి జర్నలిస్టుకు చెందిన వాహనాన్ని తనకు తిరిగి అప్పగించారు. దీంతో పోలీసులకు వివాదం కాస్త సద్దుమణిగింది.. ఈకార్యక్రమంలో.. నగర కార్యదర్శి అశోక్, ఉపాధ్యక్షులు, సాయి, ఉపేందర్, జగదీష్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా విడియో జర్నలిస్ట్ అధ్యక్షుడు నాగరాజు, శరత్, ఉపేందర్, అశోక్, గోపి, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## న్యూ డెమోక్రసీ కి రాజీనామా, ప్రజాపంథాలో చేరిక



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీకి చెందిన జిల్లా నాయకులు, జూలూరుపాడు ఎస్ డి ఎల్ సి కార్యదర్శి వై.గోపాలరావు, జూలూరుపాడు ఎస్.డి.ఎల్.సి సభ్యులు రాయల.సీద్దు, కూరాకుల. నరసింహారావు, కే. పద్మ, మడి.సీతారాములు, ఏఐకేఎంఎస్ జూలూరుపాడు మండల నాయకులు బచ్చుల.నాగేశ్వరరావు, ప్రగతిశీల మహిళా సంఘం మండల నాయకులు పోతిని.కమల, కే. పుష్ప, ఎస్. పుల్లమ్మ తదితరులు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీకి రాజీనామా చేసి సిపిఐ ఎంఎల్ ప్రజాపందా జిల్లా కార్యదర్శి కెచ్చుల. రంగారెడ్డి, కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి మాచర్ల. సత్యం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్.కృష్ణ, ఆర్. మధుసూదన్ రెడ్డి,జూలూరుపాడు మండల కార్యదర్శి బానోతు.ధర్మ సమక్షంలో మంగళవారం జూలూరుపాడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వై. గోపాలరావు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి ప్రజా ఉద్యమాలలో ఉన్నానని, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలో వివిధ స్థాయిలలో పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించామని తెలిపారు. న్యూ డెమోక్రసీ పార్టీ అనుసరిస్తున్న రాజకీయ విధానాలు నేటి దేశ పరిస్థితులకు అనుగుణంగా లేవని పాత కాలపు మూస పద్ధతులను అనుసరిస్తుందని అన్నారు. వారి విధానాలు నచ్చక ప్రజాపంథా పార్టీ చేపట్టిన రాజకీయ విధానాలు నేటి పరిస్థితులకు అనుగుణంగా ఉన్నందున, నేటి దేశ నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా పందా, కార్యక్రమం రూపొందించుకొని ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఐ ఎంఎల్ ప్రజాపందా పార్టీలో తామంతా చేరుతున్నట్లు గోపాలరావు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపందా జిల్లా కార్యదర్శి కెచ్చుల.రంగారెడ్డి మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కి చెందిన వై. గోపాలరావు తదితరులు న్యూ డెమోక్రసీ విధానాలు నచ్చక సిపిఐ ఎంఎల్ ప్రజాపందా పార్టీ విధానాలు నచ్చి న్యూ డెమోక్రసీకి రాజీనామా చేసి ప్రజాపంథాలో చేరటాన్ని స్వాగతిస్తున్నాం అని, వారందరినీ అభినందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు లింగాల. వీరభద్ర 0, ఇర్ప. రాజు, గడ్డం. పాపక్క, కుంజా. సులోచన, బానోత్.సుజాత జవహర్లాల్, తాటి. నరసింహారావు, మంద్రాజుల .కృష్ణయ్య, పారుపల్లి. బాబురావు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో సిపిఐ 'ప్రజాగర్జన' సభ

**ఖమ్మంజిల్లా నుంచి భారీ జన సమీకరణ**

**17, 18 తేదీల్లో జిల్లాలో కూనంనేని పర్యటన**

**సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో జూన్ నాలుగున జరిగే ప్రజా గర్జన సభకు ఖమ్మంజిల్లా నుంచి భారీగా ప్రజలను సమీకరించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. ప్రజాగర్జన సభ ప్రచారాన్ని గ్రామ గ్రామాన నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సిపిఐ ముఖ్య కార్యకర్తలు పార్టీ పూర్తి కాలపు కార్యకర్తల సమావేశం మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా అధ్యక్షతన జరిగిన సమావేశంలో పోటు ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ చేపట్టిన గడప గడపకు సిపిఐ కార్యక్రమ ముగింపు సందర్భంగా ప్రజాగర్జన సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సభకు భారీ జన సమీకరణలో భాగంగా గ్రామ గ్రామాన విస్తృత విస్తృత ప్రచారం నిర్వహించను న్నామన్నారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఖమ్మం, మధిర నియోజక వర్గాలకు ఇంచార్జిగా వ్యవహరిస్తారన్నారు. పోటు ప్రసాద్ వైరా. సత్తుపల్లి నియోజక వర్గాలకు, మహ్మద్ మౌలానా, దండి సురేష్ లు పాలేరు. నియోజక వర్గానికి ఇంచార్జిలుగా వ్యవహరి స్తారన్నారు. ప్రతి మండలం, గ్రామంలోను సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజాగర్జన సభ ఆవశ్యకతను వివరిస్తామన్నారు. రానున్న సాధారణ ఎన్నికల్లో సిపిఐ వ్యూహం తదితర అంశాలను సభలో ప్రజలకు తెలియజేస్తామ న్నారు. జన సమీకరణలో భాగంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు 17, 18 తేదీల్లో ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారని పోటు ప్రసాద్ తెలిపారు. 17వ తేదీన ఖమ్మం రూరల్ మండలం కస్నాతండా నుంచి కూనంనేని పర్యటన ప్రారంభమై పలు గ్రామాల లో జరుగుతుందన్నారు. 18వ తేదీన కొణిజర్ల, చింతకాని, బోనకల్, మధిర మండలాల్లో పర్యటి స్తారని ప్రసాద్ తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, కొండపర్తి గోవిందరావు, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజ నేయులు, మేకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో మారోజు వీరన్న వర్ధంతి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

సామాజిక తెలంగాణ ఉద్యమకారుడు మారోజు వీరన్న 24వ వర్ధంతిని మంగళవారం సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . వీరన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . అనంతరం జరిగిన కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొని ప్రసంగించారు . సామాజిక విప్లవానికి కుల సంఘాల ఆవశ్యకతను , భవిష్యత్తు పోరాటాలు , ఉద్యమాలకు మార్గ నిర్దేశాన్ని దిక్సూచి పట్టిన దార్శనీకుడు మారోజు వీరన్న అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఐక్యవేదిక నాయకులు బానోతు బద్రునాయక్ , ఎస్.కె. నజీమా



, అబ్దుల్ రెహమాన్ , జంపా నాయక్ , కోటేష్ నాయక్ , కిషన్ నాయక్ , ఉపేంద్ర నాయక్ , రమ్య , రవీందర్ నాయక్ , బండి రవి , జంగి పల్లి రవి , శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు .

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి**

**ముఖ్య అతిథులుగా టిపిసిసి ఉపాధ్యక్షులు,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు .మరియు నగర కాంగ్రెస్ అధ్యక్షులు**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కోరారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, మాజీ శాసన మండలి సభ్యులు పోట్ల నాగేశ్వరావులతో కలిసి కలెక్టర్ కార్యాలయంలోజాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పంట అమ్ముకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారని ప్రభుత్వం వారికి అండగా నిలవాలని అన్నారు. ఎటువంటి ఆంక్షలు లేకుండా ప్రతి గింజా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అకాల వర్షాలతో ఇప్పటికే రైతులు నష్ట పోయి ఉన్నారని ధాన్యం కొనుగోలు దగ్గర వారు మోసపోకుండా చూడాలని అన్నారు.నెల రోజుల నుంచి రైతులు దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారని ప్రభుత్వం దాన్యం కొనుగోలు విషయంలో చాలా



నిర్లక్ష్యంగా నిదానంగా వ్యవహరిస్తుందని అన్నారు. అకాల వర్షాలు వచ్చి రైతులు దాన్యం మొత్తం తడిసిపోయింది రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టడం పోగు చేసుకోవడమే సరిపోతుందని అన్నారు. చాలావరకు ధాన్యం తడిసి మొక్కలు వస్తున్నాయి రాత్రిపూట రైతులు ధాన్యం దగ్గర ఉన్నప్పుడు పాములు తేళ్లు మరియు పిడుగులు పడి చనిపోయే ప్రమాదం ఉన్నది కావున వీలైనంత త్వరగా ధాన్యాన్ని కొనుగోలు చేసే ఏర్పాటు చేయాలి అదేవిధంగా తరుగు పేరుతో రైతులను దోచుకోకుండా చూడాలని అక్రమాలకు పాల్పడిన అధికారులపై మరియు మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని . వడగళ్ళు వానకు నష్టపోయిన రైతులను అదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్స్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఇన్చార్జీలు ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి భుక్యా చంద్రకళ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ నాయకులు డానియల్ జావిద్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ నాయకులు శీలం బ్రహ్మారెడ్డి రావురు పుల్లారావు దిద్దుకూరు వెంకటేశ్వర్లు గోవిందరావు మలిదు వెంకటేశ్వర్లు మద్ది వీరారెడ్డి .బాణా లక్ష్మణ్ .బోడా తావురియా. చంద్రగిరి నగేష్ .వెంకట్ నారాయణ సయ్యద్ హుస్సేన్ . ధరావత్ వాలి. బుక్య బాలాజీ బచ్చలకూర నాగరాజు గజ్జెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## కోకాపేటలో స్థలాన్ని సందర్శించిన మంత్రి కమలాకర్, ఎంపీ రవిచంద్ర

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**



నగర శివార్లలోని కోకాపేటలో మున్నూరుకాపుల ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మంత్రి గంగుల కమలాకర్,మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్, ప్రముఖులు సర్దార్ పుటం పురుషోత్తం,చల్లా హరిశంకర్,ఆకుల రజిత్, మరికల్ పోత సుధీర్ కుమార్ లతో కలిసి సందర్శించారు. కోకాపేట వద్ద ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి గాను పలు కులాలకు ప్రభుత్వం స్థలాలు కేటాయించిన విషయం తెలిసిందే. ఆ విధంగా మున్నూరుకాపు భవనానికి 5ఎకరాల భూమితో పాటు 5కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి కేసీఆర్ కేటాయించారు. ఇందుకు సంబంధించిన పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు మంగళవారం ఉదయం మంత్రి గంగుల,ఎంపీ వద్దిరాజుతో కలిసి మున్నూరుకాపు ప్రముఖులు కోకాపేట స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి కమలాకర్,ఎంపీ రవిచంద్రల వెంట మున్నూరుకాపు ప్రముఖులు ఈసంపల్లి వెంకన్న,ఊసా రఘు,పన్నాల విష్ణువర్ధన్,జెన్నాయికోడే జగన్మోహన్,ఏటిగడ్డ అరుణక్క,మాలి కరుణాకర్, స్థానిక కౌన్సిలర్స్ గోపాల గణేష్,విజయ్ ఉన్నారు.

## తెలంగాణ స్టేట్ రిటైర్డ్ హెూమ్ గార్డ్స్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

డ్యూటీలో చనిపోయిన హెూంగార్డ్ కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం , చనిపోయిన హెూంగార్డ్ కుటుంబానికి ఎక్స్ గ్రేషియా క్రింద 8,00,000/- రూపాయలు ఇవ్వాలని ఫ్లాగ్ కార్డులతో జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు . ఈ సందర్భంగా చనిపోయిన హెూంగార్డ్ కుటుంబ సభ్యుల మాట్లాడుతూ మా కుటుంబాలకు ఆసరాగా ఉన్న , పెద్దదిక్కు అయిన వారు చనిపోయినప్పుడు మా కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించగలని , అదే విధంగా చనిపోయిన హెూంగార్డ్ కుటుంబాల వారికి వెల్ఫేర్ ఫండ్ ద్వారా ఎక్స్ గ్రేషియా రూ. 8,00,000/-లు ఇప్పించగలని , గతంలో తమ జీతాల నుండి ఒక్కరోజు జీతం , చనిపోయిన హెూంగార్డు , రిటైర్డ్ అయిన హెూంగార్డు , ఒన్ డే శాలరీ ఫండ్ను ఇచ్చే విధంగా శ్రీయుత ఎ.వి. రంగనాథ్ ను యూనియన్ మెంబర్ అడుగగా వారు అంగీకరించి ఏర్పాటు చేసినారు . అది కొంత కాలం మంచిగా నడిచినది హెూంగార్డు కుటుంబాలకు ఆసరా అయినది . కాని ప్రస్తుతము హెూంగార్డ్ నుండి కన్ డే శాలరీ ఫండ్ను ఇవ్వనీయడం లేదని . దీని వలన రిటైర్డ్ అయిన మరియు చనిపోయిన హెూంగార్డ్కు ఒన్ డే శాలరీ ఇవ్వడం లేదు కావున వారి కుటుంబాల వారు చాలా దీనస్థితిలో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . కావున తమపై దయవుంచి విషయమును పరిశీలించి హెూంగార్డ్ ఒన్ డే శాలరిని మరల పునరుద్ధరించే విధంగా తగు చర్యలు తీసుకోవలని కోరారు . ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఎస్.కె సైదులు , సెక్రటరీ నూనె నాగేశ్వరరావు , ఎం.అరుణ , ఏ.రేణుక , జి.లక్ష్మణ్ , ఎన్ నాగలక్ష్మి , బి.గోపికృష్ణ , సిహెచ్ రవితేజ , బి.పద్మ తదితరులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఎస్.కె సైదులు , సెక్రటరీ నూనె నాగేశ్వరరావు , ఎం.అరుణ , ఏ.రేణుక , జి.లక్ష్మణ్ , ఎన్ నాగలక్ష్మి , బి.గోపికృష్ణ , సిహెచ్ రవితేజ , బి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

# అంబరం తాకిన సంబురం

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

**జిల్లా నుంచి రాష్ట్ర కార్యవర్గంలోకి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నందగిరి శ్రీను,రాష్ట్ర కార్యదర్శిగా జి.ఎస్.ప్రసాదరావు ను టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సమావేశం అనంతరం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు అప్జల్ హసన్,ఆర్.వి.ఎస్.సాగర్ ల ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో సోమవారం రాత్రి అన్ని యూనిట్ ల మరియు ఫోరమ్ ల ,మహిళావిభాగం తదితరులు ఘనంగా సన్మానించారు.**









### కేంద్ర సంఘానికి హృదయపూర్వక కృతజ్ఞతలు... అప్జల్ హాసన్ జిల్లా అధ్యక్షులు

జిల్లా అధ్యక్షులు అప్జల్ హాసన్ మాట్లాడుతూ జిల్లాకు రెండు కీలక పదవులు కేటాయించినందుకు రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మామిళ్ళ రాజేందర్ అన్నకు అలాగే ప్రధాన కార్యదర్శి శ్రీ మారం జగదీష్‌లకు ఖమ్మం జిల్లా టీ ఎన్ జీ యూనియన్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కార్యవర్గ సమావేశం లో ముఖ్య ఎజెండా అయినటువంటి సభ్యత్వ నమోదు ,అలాగే నూతన హౌసింగ్ సొసైటీ లో సభ్యత్వ నమోదు చేపట్టాలని ,దానికోసం యూనిట్ ,ఫోరమ్ మరియు అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు చొరవ చూపాలని కోరినారు. జిల్లా మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ మరియు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మామిళ్ళ రాజేందర్ అన్న, జగదీష్ అన్నల సహకారం తో ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి ఇంటి స్థలం మంజూరు అయ్యేలా కృషి చేస్తానని ఎవరైతే సొసైటీ ఇళ్ల స్థలాల పేరుతో అమాయక ప్రభుత్వ ఉద్యోగుల నుంచి లక్షల రూపాయలు వసులు చేసినారో, ఆ డబ్బు తిరిగి చెల్లించకపోతే వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని కోరినారు మీకు అండగా టీ ఎన్ జీ ఓ సంఘం ఉంటుందని భరోసా ఇచ్చినారు.

ఉద్యోగులకు రావాల్సిన పి ఆర్ సి, ఐ ఆర్, ఈ హెచ్ ఎస్ లను కేంద్ర నాయకత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కెసిఆర్ గారి ని కలిసి త్వరలోనే ప్రకటన వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చినారు అని ,అలాగే సీ పి ఎస్ జూనియర్ పంచాయతీ సెక్రెటరీ ,ఎం జి ఎన్ ఆర్ ఈ జీ ఎస్ ఉద్యోగులను క్రమబద్దీకరించే విధంగా ప్రభుత్వ న్నీ కోరతామని అన్నారు ...

### సీపీఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ విధానంను అమలు చేయాలి... జిల్లా కార్యదర్శి ఆర్.వి.ఎస్.సాగర్

జిల్లాకు రెండు పదవులు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర సంఘం ఆదేశాలతో జిల్లాలో ప్రత్యేకమైనటువంటి మెంబర్ షిప్ డ్రైవ్ ప్రణాళిక ను చేపట్టినట్లు పేర్కొన్నారు.సీపీఎస్ విధానం ,ఇన్ కాం ట్యాక్స్ చర్యలకు నిరసనగా సీపీఎస్ ను రద్దు చేసి...ఓపిఎస్ విధానం ను అమలు చేయాలని కేంద్ర సంఘం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. కేంద్ర సంఘం కూడా సిపిఎస్ విధానం పై స్పష్టమైన వైఖరితో ఉన్నట్లు తెలియజేశారు. ఈ సమస్య రాష్ట్ర అధ్యక్షుల దృష్టిలో ఉన్నట్లు తెలిపారు. లోపభూయిష్టంగా ఉన్న ఇన్ కాం ట్యాక్స్ పై కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సూచించారు. జిల్లాలో ఉన్న అన్ని ఫోరమ్,యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు సభ్యత్వ నమోదు ప్రత్యేక డ్రైవ్ ను ముమ్మరంగా చేపట్టాలని కోరారు. ప్రతి ఒక్కరికి ఇండ్ల స్థలాలు వచ్చే విధంగా టిఎన్జీవో జిల్లా శాఖ కృషి చేస్తోందని,ఆదిశగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు.

### సంఘం కొరకు నిరంతరం కష్టపడతాను... రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను

ఈ సందర్భంగా సన్మాన గ్రహీత నందగిరి శ్రీను మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పట్ల సేవకు కృషిలో భాగంగా ఇంతకుముందు రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రెటరీగా ఇచ్చారు. ఇప్పుడు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.సంఘం కోసం,ఉద్యోగుల కోసం...నమ్ముకున్న వాళ్ళ కోసం నిరంతరం కష్టపడి పని చేస్తాను.ఉద్యోగులకు రావాల్సిన ప్రతి బెనిఫిట్ కొరకు పోరాడతాను. జిల్లా అధ్యక్ష,కార్యదర్శుల కు అండగా ఉండి సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని తెలిజేశారు. జిల్లాకు రెండు కీలక పదవులు తెచ్చేందుకు కృషి చేసిన జిల్లా అధ్యక్షులు అప్జల్ హసన్ కు అదేవిధంగా రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు మామిళ్ళ రాజేందర్,మారం జగదీష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం ను ప్రారంభించాలని తెలిపారు. అదేవిధంగా కొత్తగా ఏర్పడిన సొసైటీలో సభ్యత్వం తీసుకుంటే,ప్లాట్లు లేనటువంటి వారికి ప్లాట్ల కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేస్తామని చెప్పారు. టీఎన్జీవో సొసైటీ యూనియన్ ఆధ్వర్యంలోనే కొనసాగాలని తెలిపారు.

## టీఎన్జీవో రాష్ట్ర నేతలకు ఘన సన్మానం
## వేడుకలా జరిగిన సత్కారం...
## పలు కీలక అంశాలపై ప్రతిపాదనలు

### హౌసింగ్ సొసైటీ టీఎన్జీవో చేతిలోనే ఉండాలి... రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్.ప్రసాద్ రావు

హౌసింగ్ సొసైటీ టీఎన్జీవో చేతిలోనే ఉండాలి. టీఎన్జీవోనే గెలిపించుకునేందుకే ఉద్యోగులు కృషి చేయాలి. కేంద్ర సంఘం ఆదేశాల మేరకు సొసైటీ ఎన్నికలలో టీ ఎన్ జీ ఓ గెలుపుకు కృషి చేస్తాం . ఉద్యోగుల సమస్యల కొరకు పోరాడుతాం. ప్రభుత్వం ఫ్రెండ్లీ గవర్నమెంట్ గా ఉంది. ఉద్యోగుల సమస్యలు ఏవి ఉన్నా అధ్యక్ష,కార్యదర్శులు మామిళ్ళ రాజేందర్,మారం జగదీష్ ల ఆదేశానుసారం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు అప్జల్ హసన్,ఆర్.వి.ఎస్.సాగర్ ల పిలుపు మేరకు ఉద్యోగుల సమస్యల కొరకు కృషి చేస్తాం.

ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చుంచు వీరనారాయణ ,ఉపాధ్యక్షులు ఎండీ మజీద్ , ట్రెజరర్ భాగం పవన్ ,టౌన్ సెక్రెటరీ కట్టా నవీన్ , మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శాబాసు జ్యోతి ,కార్యదర్శి ఈ .స్వప్న ,జిల్లాలోని అన్ని ఫోరం లు,యూనిట్ ల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జిల్లా మరియు టౌన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయాలి

### ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి...పీడీఎస్ యూ

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం లెనిన్ నగర్ లోని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా. పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ ఉపేందర్ .జి మస్తాన్ లు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ విద్య సంస్థలను కాపాడాలని ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలను రద్దు చేయాలని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్న కేసీఆర్ గారు అసెంబ్లీ సాక్షిగా బడా కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రభుత్వం ఆధీనంలోకి తిసుకుంటామని హామీ ఇచ్చినట్టు ఇచ్చి ఆ హామీని పక్కదారి పట్టించారు ప్రభుత్వ విద్య సంస్థలను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వాలు బడా కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తూ విద్యార్థుల ప్రాణాలు తీసిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో కనపడతా ఉంది తెలంగాణ రాష్ట్రం వస్తే పేద విద్యార్థుల బతుకులు మారుతాయని అనుకున్నాం కానీ ప్రభుత్వ విద్యా సంస్థలలో వర్షం వస్తే విద్యాలయాలు కురుస్తున్న కూడా విద్యార్థులు తడుచుకుంటూ చదువు కొనసాగిస్తున్న పరిస్థితి కనబడతా ఉంది అని ఏవైతే ప్రభుత్వ స్కూల్స్ మరియు కళాశాలలు శిధిలవ్యవస్థలో ఉన్న బిల్డింగులను మరమ్మతులు చేయాలి వీటిని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఒక ఎమ్మెల్యే గారు చనిపోతే ఆరు నెలలు తిరగకముందే బై ఎలక్షన్లు పేరుతో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఎలక్షన్లు నిర్వహించి ఎమ్మెల్యేను ఎన్నుకుంటున్న స్థితి కనిపిస్తుందాని అన్నారు. కానీ విద్య సంస్థలలో ఖాళీ అయిన ఉపాధ్యాయ నియామకాలు కానీ లెక్చరర్ లా నియామకాలు జరపని పరిస్థితి ఈ రాష్ట్రంలో కనిపిస్తుందాని మరియు ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకుండా వాటిని కూడా పక్కదారి పట్టిస్తున్నారాని రాజకీయాల మీద ఉన్న శ్రద్ధ విద్యవ్యవస్థ మీద లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదవ తరగతి పాసైన విద్యార్థులు మరియు ఇంటర్ సెకండియర్ పాస్ అయిన విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరాలని వారు అన్నారు ఖమ్మం నగరంలోని కొన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో అనుమతులు లేకుండా బిల్డింగులు నడిపిస్తున్నరాని. వాటిపై చర్యలు తీసుకోకుండా జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యం వ్యవహరిస్తుందని అడ్మిషన్ల పేరుట కొన్ని కళాశాలలు గ్రామాలకు వెళ్లి విద్యార్థుల దగ్గర్నుంచి అడ్మిషన్ చేస్తూ విద్యార్థులను ఇబ్బందులు పెట్టిన పరిస్థితి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కనపడతా ఉందని ఏవైతేకళాశాలు ఉన్నాయో ఆ కళాశాల పై చర్యలు తీసుకోవాలని అధిక ఫీజులు వసూలు చేస్తున్న బడా కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలని విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వ విద్యాసంస్థలను బలపేతం చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాం ఈ సమస్యలు పరిష్కరించకపోతే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (%ూణఖ%) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని కేసీఆర్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు. జి గోపి రామకృష్ణ సాగర్ చలపతి పాల్గొన్నారు.

# భైరవునిపల్లిలో సిపిఎం ఇంటింటి ప్రచారం

**నేలకొండపల్లి , కెరటం న్యూస్**



మండలంలోని భైరవునిపల్లి గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తున్న సిపిఐ(ఎం)ను రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆదరించాలని కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కేవీ రామిరెడ్డి మాట్లాడుతూ సొంత ఇంటి స్థలం ఉన్న ఇల్లులేని పేదవారికి ఐదు లక్షల రూపాయలు కేటాయించాలని, పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డులను మంజూరు చేయాలని, ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తుఫానుకు దెబ్బతిన్న పంటలకి నష్టపరిహారం ఎకరానికి 10000/ అందించాలని, గ్రామంలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి పెదపాక భాస్కరరావు సభ్యులు పెదపాక మల్లేశ్వరరావు, పెదపాక పుల్లయ్య గుండపునేని గోపి, వేనేపల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.